క్లుప్తంగా

డ్రైయినేజీ పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని 34వ వార్డు పరిధిలో గల కిసాన్‌నగర్‌లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందజేయాలి

రామన్నపేట : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేంద్ర మహారాజ్ అన్నారు. మంగళవారం డీఎస్‌పీ మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూరెళ్ల నరసింహ, సురేష్, వెంకటేష్, గోపి, గోవర్దన్, స్వామి, నవీన్, అశోక్, మల్లేష్, మారయ్య, నరేందర్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఓల్డేజ్ హోమ్ ఏర్పాటు చేయాలి

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఓల్డేజ్ హోమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. పట్టణంలో అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి టీఎస్‌సీఏ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహరావుతో పాటు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి హాజరై అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పనుల పై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమణయ్య, కోశాధికారి నర్సింగ్‌రావు, దశరథ, భిక్షపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి : ఈ నెల 22న నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ రామిడి రాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు వాకిటి నర్సింహ్మారెడ్డి, ఎలిమినేటి సుమన్‌రెడ్డి, జమ్ముల కృష్ణారెడ్డి, నోముల పరమేశ్వర్‌రెడ్డి, మేత సోమిరెడ్డి, పక్కీర్ కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

రైతుబంధు సమన్వయ సమితి కమిటీ ఎన్నిక



మాధవరెడ్డి

రామన్నపేట : రైతుబంధు సమన్వయసమితి మండల కో ఆర్డినేటర్‌గా కుంకుడుపాముల గ్రామానికి చెందిన బొక్క మాధవరెడ్డిని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా కూనూరు యాదమ్మ(రామన్నపేట), వంగాల యాదయ్య(జనంపల్లి), చల్ల అంజయ్య(నీర్నెముల), పోతుల స్వామి(ఉత్తటూరు), ఎడ్ల నరేందర్‌రెడ్డి(వెల్లంకి), చిట్టిమల్ల అంజయ్య(తుర్కపల్లి), వలమల్ల అందమ్మ(ఇస్కిళ్ల), గునగంటి రేణుక(బాచుప్పల), ఎండీ అక్బర్(ఎన్నారం), మామిడి పాండురెడ్డి(మునిపంపుల), చల్లమల్ల నర్సిరెడ్డి (బోగారం), జడల పార్వతమ్మ(దుబ్బాక), బొడిగె శ్రీనివాస్(శోభనాద్రిపురం), దోమల ఐలేశ్వరి(సూరారం), గర్దాసు కర్ణాకర్(ఇంద్రపాలనగరం), ఆవనగంటి నర్సింహ(పల్లివాడ), కడారి ముత్తమ్మ(నిధానపల్లి), వెలిజాల నర్సింహ(కక్కిరేణి), ఏళ్ల మల్లారెడ్డి (సిరిపురం),ఎలుగ బుచ్చిరెడ్డి (సర్నేనిగూడెం) లను నియమించారు.

నష్టపరిహారం చెల్లించాలి

ఆలేరురూరల్ : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మావిడాల భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఇద్రీస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, మావిడాల, శ్రీనివాస్, సోమయ్య, బాలమల్లేష్, ఐలయ్య, భాస్కర్, శ్రీశైలం, సిద్దులు, సిద్దేశ్వర్, యాకయ్య, స్వామి, బీరయ్య నాగరాజు పాల్గొన్నారు.

ఆలేరు బంద్ ప్రశాంతం

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బీజేపీకి మద్దతుగా వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, చిరిగె శ్రీనివాస్, బడుగు జహంగీర్, బందెల సుభాష్, మహేష్, రాజు, రమేష్, పేరపు ఆనంద్, గంగేష్, తోట మల్లయ్య పాల్గొన్నారు.

స్థల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రిలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవన నిర్మాణాలకు కేటాయించిన స్థలాన్ని మంగళవారం టీఎస్ ఈడబ్ల్యూటీసీ డీఈ శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంగళవారం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ రామానుజచార్యులు తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 104 మంది పరీక్ష రాయగా 89మంది విద్యార్థులు, సెకండ్ ఇయర్ 113మంది పరీక్షలు రాయగా 106మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జి.సౌమ్య 399, టి.విజయలక్ష్మి 381, బైపీసీలో టి.అపర్ణకు 399, టి.శృతికి 379, హెచ్‌ఈసీలో ఐ.కృష్ణవేణికి 420, అశ్విని 418, సీఈసీ అర్చన 434, వైష్ణవి 377 మార్కులు సాధించినట్లు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఎస్.నక్షత్ర 954, ఎం.స్రవంతి 952, బైపీసీలో అనురాధ 962, కె.రాజు 938, హెచ్‌ఈసీలో ఏ.సువర్ణలక్ష్మి 852, సీహెచ్ మానస 799, సీఈసీలో జి.సింధు 931, పి.శ్రీలక్ష్మి 898 మార్కులు సాధించారని తెలిపారు.



నక్షత్ర, ఎంపీసీ (954) | అనురాధ, బైపీసీ (962) | సువర్ణలక్ష్మి హెచ్ఈసీ (852)

మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో..

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85శాతం, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 79శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకెండ్ ఇయర్ బైపీసీలో సాత్విక 979, ఎంపీసీలో మనీషా 973, సీఈసీలో నికిత 943 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో దివ్యశ్రీ 459, ఆకాంక్ష 451, హాసినికి 451, సీఈసీలో పల్లవి 408 మార్కులు సాధించారు.

ఆలేరులో..

ఆలేరురూరల్ : మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీఈసీలో వి.బిందు 959/1000, కె.అక్షయ 959, ఎంఈసీలో ఎం.ప్రమీల 926/1000, కావ్య, దీక్షిత 910 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ శీలం సునీత తెలిపారు. ఆలేరు ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 42 శాతం ఉత్తీర్ణత, ప్రథమ సంవత్సరంలో 37.83శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మైనార్టీ గురుకుల కళాశాలలో..

ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ జహీర్‌బేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో గీతాంజలి 961/1000, చందన 953, సాధియా హుస్సేన్ 946 మార్కులు, బైపీసీలో శృతి 960/1000, రమ్య 945/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సత్తా చాటిన బాలికలు



హర్షిత, సీజీఏ (983) | సాయికీర్తన, ఎంపీసీ(973) | హరినాథ్, ఎంపీసీ (980)

భూదాన్‌పోచంపల్లి : ఇంటర్ ఫలితాలలో బాలికలు సత్తా చాటారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ ఫలితాలలో 143 మందికి 48 మంది (34శాతం), సెకండ్ ఇయర్‌లో 138 మందికి 67 మంది (49శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. సీజీఏలో పోచంపల్లికి చెందిన ఏలే హర్షిత 983/1000 మార్కులు, కూరపాటి సాయికీర్తన ఎంపీసీ విభాగంలో 973/1000, దాసుగారి భావన 968/1000 మార్కులు, గంగదారి సరిత 965/1000 మార్కులు సాధించారు. మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 119 మందికి 36 మంది(30శాతం), సెకండ్ ఇయర్‌లో 111 మందికి 52 మంది (47 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో భావన ఎంపీసీలో 949/1000 మార్కులు, చరిస్మా బైపీసీ విభాగంలో 960/1000 మార్కులు, నందిని 938/1000 మార్కులు, సుప్రజ సీఈసీలో 928/1000 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీలో వివేకానంద 428/470 మార్కులు, నేహ బైపీసీలో 339/470, సుష్మిత సీఈసీలో 379/500 మార్కులు సాధించారు.

బీసీ గురుకుల పాఠశాలలో..

మండల పరిధిలోని దేశ్‌ముఖిలో గల బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటారు. ఫస్ట్ ఇయర్‌లో 55 మందికి 38 మంది(69శాతం) ఉత్తీర్ణత, సెకండ్ ఇయర్‌లో 56 మందికి 42 మంది (75 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో కె.హరినాథ్ 980/1000 మార్కులు, సాయికిరణ్ ఎంపీసీలో 969/1000 మార్కులు, శివప్రసాద్ బైపీసీలో 965/1000 మార్కులు, శివరామ్ 960/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు.

సర్వేల్ గురుకులంలో..



మల్లికార్జున్, ఎంఈసీ(980) | సాయిశివరెడ్డి, ఎంపీసీ(988) | భాను, బైపీసీ(982)

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 155మంది విద్యార్థులకు 150మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 156మందికి 155మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 988 మార్కులతో సాయిశివరెడ్డి, బైపీసీలో 982మార్కులతో భాను, 963 తమ్మడి వెల్లువ ప్రభంజన్‌రావు, ఎంఈసీలో 980మార్కులతో ఎం. మల్లికార్జున్ ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలో బీపీసీలో 440మార్కులకు ఆర్. దినేష్ 437మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో 470మార్కులకు కె. రాకేష్, కె.హర్షవర్ధన్, సాయిచరణ్, బీ.గౌతమ్, ఎం.శశాంక్ 466మార్కులు సాధించారు. ఎంఈసీలో 500మార్కులకు ఎన్.పవన్‌సాయి 489 మార్కులు సాధించారు. సర్వేల్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, కళాశాల అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 111మందికి 28మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 119మంది విద్యార్థులకు 67మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 158మందికి 103మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 175మంది విద్యార్థులకు 147మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో గణేష్ 971 మార్కులు, బైపీసీలో అనూష 961మార్కులు, సీఇసీలో ఎస్. రాఘవేంద్ర 965 మార్కులు సాధించగా.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో సౌమ్య 973మార్కులు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో బద్దుల భవ్యశ్రీ 439మార్కులు సాధించారు.

కస్తూరిబా జూనియర్ కళాశాలలో..



మౌనిక/958, బైపీసీ | మేఘన/955, బైపీసీ | వెన్నెల/954, బైపీసీ

మోత్కూరు: ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కస్తూరిబా జూనియర్ కళాశాల ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో 37 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 35 మంది ఉత్తీర్ణులయ్యారని కళాశాల స్పెషల్ ఆఫీసర్ సి.హెచ్.యాదమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జి.నందిని 965 మార్కులు, ఎ.సుష్మిత 963 మార్కులు, బి.రూప 951 మార్కులు, ఎస్.సంధ్య 950 మార్కులు, బి.రక్షిత 941 మార్కులు సాధించారన్నారు. సీఈసీ ద్వితీయ సంవత్సరంలో 16 మందికి 9 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఎస్.నిషశ్రీ 871 మార్కులు, సీహెచ్.లావణ్య 859, ఎం.మహాలక్ష్మి 849 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీఈసీ ప్రథమ సంవత్సరంలో, ఎంపీహెచ్‌డబ్ల్యూలో 30 మంది, సీఈసీలో 17 మంది, ద్వితీయ సంవత్సరం సీఈసీలో 44 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..

మోత్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15 మంది విద్యార్థులు 900లకు పైగా మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ జీఏఆర్ ప్రభ జస్టిస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 124 మంది పరీక్షలకు హాజరు కాగా 78 మంది ఉత్తీర్ణత సాధించనట్లు తెలిపారు. వత్తి విద్యా కోర్సుల్లో 77 మంది విద్యార్థులు హాజరు కాగా 67 మంది ఉత్తీర్ణత పొందారన్నారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో పి.మౌనిక 958 , మేఘన 955, జె.వెన్నెల 954, ఎంపీసీ విభాగంలో సుధీర్ 914, ఎంపీసీలో ఎం.మనీషా 881, ఎం.మహేష్ 849, సీఈసీ విభాగంలో కె.సందీప్ 912, వత్తి విద్యా కోర్సుల్లో ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో ఎం.వాసంతి 942, ఎం.ఉమ 924, జె.తన్మయ్ 914, శివాని 914, అకౌంటెన్సీ ట్యాక్సేషన్ విభాగంలో ఎన్‌డీ అస్లాం 911, తాటి దుర్గాప్రసాద్ 904 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ వివరించారు.

బాలికలదే పైచేయి..



జి.దివ్య, బైపీసీ | వర్ష, ఎంపీసీ

గుండాల : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బాలికలు పైచేయి సాధించారు. మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో ద్వితియ సంవత్సరంలో వి.వర్ష, ఎంపీసీలో 939 మార్కులు, టి.దివ్య, బైపీసీలో 977, డి.అశ్విని, సీఈసీలో 792, ఆర్.సందీప్ ఎంఈసీలో 627 మార్కులు సాధించారు. మొత్తం 128 మంది విద్యార్థులకు 82 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో బి.పూజ ఎంపీసీలో 437, పి.రాఘవ 388 మార్కులు, కె.స్వాతి సీఈసీలో 298 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 119 మంది విద్యార్థులకు 42 మంది ఉత్తీర్ణులయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.సురేష్‌బాబు తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణత..

రామన్నపేట : రామన్నపేట మండలం జనంపల్లి బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో 35మంది విద్యార్థులు లు పరీక్ష రాయగా 35మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 33మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించారు. దోతి అక్షర 987, వి.నవ్య 982, వై.సింధూజ 980 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో విభాగంలో 38మంది పరీక్ష రాయగా 38మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 33మంది 900కు పైగా మార్కులు సాధించారు. సీహెచ్ తేజస్విని 983, పి.శ్రీహర్షిని 981, జి.రమ్య 981 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో గంట మానస 430, చౌబీ దీక్షకుమారి 421, గాలి మీనాక్షి 421మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కోడి శిరీష 464, గుండు శిరి 464, జెల్ల మృణాళిని 460మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అందరి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజా తెలిపారు.



దోతి అక్షర, బైపీసీ (987) | తేజస్విని, ఎంపీసీ(983) | నవ్య, బైపీసీ (982)

రామన్నపేట : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 51శాతం, ప్రథమ సంవత్సరంలో 45శాతం ఉత్తీర్ణతను సాధించారు. సీనియర్ ఇంటర్‌లో బి.నరేందర్ 941మార్కులు, ఎంఎల్‌టీ(ఒకేషనల్)లో హుమేరా కౌసర్ 978 మార్కులు, సీఈసీలో ఎస్.మానస 924మార్కులు, సీజీటీ(ఒకేషనల్)లో వి.చైతన్య 920మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంఎల్‌టీలో తనుష్క 478మార్కులు, ఎంపీసీలో కార్తీక్‌రెడ్డి 458మార్కులు, కంప్యూటర్ సైన్స్‌లో డి.నవీన్ 443మార్కులు, బైపీసీలో కౌసర్‌ఫ్రిదోస్ 417మార్కులు, సీఈసీలో ఎం.శైలజ 388మార్కులు, హెచ్ఈసీలో యు.వెంకటేష్ 382మార్కులు, బైపీసీలో ఎస్‌కే తమన్న 411మార్కులు, ఎంటీలో వై.భిక్షపతి 397మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.సంజీవ తెలిపారు.

రాజాపేటలో..



రామకోటి, ఎంపీసీ (968) | చరణ్‌కుమార్, ఎంపీసీ (978)

రాజాపేట : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాజాపేట గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో భానుప్రసాద్459 మార్కులు, వెంకటేష్ నాయక్ 458, బైపీసీలో జేమ్స్ 395, ప్రదీప్ 388 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో చరణ్‌కుమార్ 978, రామోజీ 968, బైపీసీలో నరేందర్ 977, రాజ్‌కుమార్ 976 మార్కులు సాధించారు. కళాశాలలో మొదటి సంవత్సరం 73 మందికి 72 ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. శ్రీ సరస్వతీ కళాశాలలో విద్యార్థిని సాత్విక 984 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు.

అమ్మాయిలదే హవా..

బొమ్మలరామారం : ఇంటర్ పరీక్ష ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. బైపీసీలో మోడల్ స్కూల్ సెకండీయర్ విద్యార్థిని శ్రీహిత 969, భవాని 915 మార్కులు, ఎంపీసీలో అడెపు గీత 904, సీఈసీలో స్వాతి, ఎంఈసీలో తేజ 890 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ర్యాకల వర్షిత 427(ఎంపీసీ) పిట్టల వాణి 411(ఎంపీసీ), శ్రావణి నాయక్ 374 (ఎంఈసీ), హర్షిక 349 (బైపీసీ) పండుగ భార్గవి 391(సీఈసీ)మార్కులు సాధించారు. కేజీబీవీలో ఫస్టీయర్‌లో 42 మందికి 30 మంది, సెకండీయర్ లో 29 మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 43 మందికి 10 మంది, సెకండీయర్‌లో 38 మందికి 12 పాసయ్యారు.



శ్రీహిత, బైపీసీ (969) | వర్షిత, ఎంపీసీ (427)

సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో..



వై .సంధ్య | త్రిష, ఎంపీసీ

అడ్డగూడూరు : మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరంలో 85 శాతం ఉతీర్ణత సాధించగా ఎంపీసీలో త్రిష 463 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో 94.7 శాతం ఉతీర్ణత సాధించగా ఎంపీసీలో వై. సంధ్య 979 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రూప తెలిపారు.

గురుకుల విద్యార్థినుల విజయకేతనం



చందన | హారిక

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 35మందికిగాను 34మంది, బీపీసీ విభాగంలో41మందికి 41మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 35మంది, బీపీసీలో 41మందికి అందరూ విద్యార్థినులు పాసయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కె.లావణ్య 990మార్కులు, ఎంపీసీలో ఝాన్సీ, హానీ, అనూష, జ్యోతిలు 986మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.గాయత్రి 466, కావ్యశ్రీ, శృతి, నిశ్చల, శ్రీహిత, కళ్యాణి, ధనలక్ష్మిలు 464మార్కులు, బీపీసీలో ఎం.హారిక 434, సాద్విక 433, ఉమామహేశ్వరి, శైలు 432, హన్సిక, నవ్యలు 430చొప్పున మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడంపట్ల ప్రిన్సిపల్ సరోజ హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 96మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 62మంది, ద్వితీయ సంవత్సరంలో 118మందికి 77మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో చందన 447మార్కులు సాధించింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో కె.రమ్య 462మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ దీపాజోషి తెలిపారు.

మోడల్ పాఠశాలలో..

వలిగొండ : మండలంలోని లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల కేంద్రానికి చెందిన కురపాటి ఎల్లప్ప ఉమాలక్ష్మి దంపతుల ద్వితీయ పుత్రిక కురపాటి సాయి శ్రీజ మంగళవారం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 988 సాధించి సత్తా చాటింది. నీరటి రజని ఎంపీసీలో 978 మార్కులు, బైపీసీలో కాముని కృష్ణ శ్రీ 975, మల్ల అర్పిత 973 సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో తోట అక్షిత 442 మార్కులు, బైపీసీ లో గడ్డం మేఘన 426 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాము తెలిపారు.

తుర్కపల్లిలో..



సోనియా బైపీసీ (947) | దన్నిరాం కార్తీకా, సీఈసీ (938)

తుర్కపల్లి: మండలంలోని మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో 55 శాతం ఉతీర్ణత సాధించి ప్రతిభ చాటారు. బైపీసీలో బానోత్ సోనియా 947 మార్కులు, సీఈసీ విభాగంలో దన్నిరాం కార్తీకా 938 మార్కులు, ఎంపీసీ విభాగంలో వల్లపు మానస 864 మార్కులు సాధించారు. సీఈసీ మొదటి సంవత్సరంలో తేజురి శ్రీలత 385 మార్కులు, ఎంపీసీలో మొరగు ప్రసన్న 442, బైపీసీలో తేజావత్‌లావణ్య 429 మార్కులు సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ వెంకటరమణ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట ఉన్నత పాఠశాల 1989–90 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు వెంకటేష్, బాబు, మురళి, రాములు, అశోక్, బాలరాజు, రమేష్, విజయ, అరుణ, సుభద్ర, గౌసియా, వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భువనగిరిటౌన్ : హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రహదారి బంగ్లాలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు గిరిష్, మనోజ్, వాసుదేవ్‌రెడ్డి, నవీన్, ముఖేస్, సందీప్ ఉన్నారు.

రెగ్యులరైజ్ చేసే వరకు ఉద్యమిస్తాం

భువనగిరిటౌన్ : తను రెగ్యులరైజ్ చేసే వరకు ఉద్యమిస్తామని పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. దీక్షకు కాంగ్రెస్ పార్టీ, వివిధ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకుల బీర్ల ఐలయ్య, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బీసుకుంట్ల సత్యనారాయణ, ఎండీ మజహర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు అరె రాజు, ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్, వెంకటేశం, శ్రీనివాస్, శివ, స్వరూప, అలివేలు, మమత, స్వామి, మహేందర్, రామకృష్ణ, కృష్ణయ్య, సంతోష్ పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ గుండు నర్సింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్ పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

మోత్కూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం అణచివేత దోరణి సరి కాదని, వారిని రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజ్ తదితరులున్నారు.

సీసీ రోడ్లకు మరమ్మతులు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీసీరోడ్లు నాణ్యత కోల్పోయి నెలల వ్యవధిలోనే దెబ్బతినడంతో తిరిగి మరమ్మతులు చేస్తున్నారు. సీసీ బ్యాంకు నుంచి సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు (వడ్డెర కాలనీ–సుందరయ్య కాలనీ రోడ్డు) 300 మీటర్ల దూరం టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.14 లక్షల వ్యయంతో కొన్ని నెలల క్రితం సీసీ రోడ్డు నిర్మించారు. నిర్మాణంలో వాటర్ క్యూరింగ్ సరిగ్గా లేకపోవడంతో ఇప్పుడు కంకర తేలి రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రస్తుతం రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు.

ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

మోత్కూరు : ఉపాధిహామీ కూలీల వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంజయ్య, చంద్రకళ, మంగ, బుచ్చమ్మ, ముత్తమ్మ, నర్సయ్య, వెంకన్న, మమత, ఎల్లమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సంస్థాన్ నారాయణపురం : ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగళవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ఆ సంఘం నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ, గుంటోజు శ్రీనివాసాచారి, దొంతగోని పెద్దులు, పిట్ట రాములు, గాజుల అంజయ్య, విమల, ఇందిరమ్మ, ఎల్లమ్మ, భారతమ్మ, స్వప్న, అచ్చమ్మ, హరిత, యాదమ్మ, రజిత, మంజుల, పుష్పలత, లక్ష్మి పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు పారదర్శకంగా నిర్వహించాలి

తుర్కపల్లి: ఉపాధిహామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారంలో ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఏపీఓ నర్సయ్య, ఈసీ యశోధ, టీఏ జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్ఐ యుగేంధర్‌కు సన్మానం

బీబీనగర్: బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన యుగేంధర్‌ను మంగళవారం పింగళి సేవాదళ్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునందన్‌గౌడ్, మోయిన్, నరేంధర్, అంజి, నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, చంద్రశేఖర్, అజయ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మర్రిబావితండాకు చెందిన మెగావత్ రాజీ ప్రమాదశాత్తు కాలు విరిగింది. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమకూర్చిన రూ.50వేల ఆర్థికసాయాన్ని మంగళవారం స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మెగావత్ రాజు, శ్రీను నాయక్, మంత్రు, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పోలీసులకు మోత్కూరు ప్రాథమిక వైద్యాధికారి హేమంత్ మంగళవారం సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సామగ్రి విక్రయిస్తున్న వాహనాలకు జరిమానా

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ సామగ్రి విక్రయిస్తున్న రెండు వాహనాలకు రూ.2500 చొప్పున జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి : ఈ నెల 18న నాగోల్‌లోని శుభం గార్డెన్‌లో నిర్వహించనున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర స్థాయి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుర్గపతి లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం ఓబీసీ మోర్చా జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, పాశం భాస్కర్, నాయకులు బందారపు లింగస్వామి, పడాల శ్రీనివాస్, ఆనంద్‌గౌడ్, కృష్ణ, అచ్చయ్య, శ్రీనివాస్, సోమయ్య, దశరథ, రాంచందర్, ఉదయ్‌కిరణ్, వెంకటేష్, చారి పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

వలిగొండ : ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. మంగళవారం స్థానిక చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, శివరాత్రి లక్ష్మమ్మ, రమేష్ గౌడ్, సాయిని యాదగిరి, శ్రీను, వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మోటకొండూర్: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చిరబోయిన రాజయ్య, కొరుటూరు బాల్‌నర్సయ్య, రాగి రామచంద్రారెడ్డి, జన్నె భిక్షపతి, శ్రీను, మల్లారెడ్డి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.